
భగవంతుడంటే నాకు నమ్మకం లేదని కాదు. ఉంది. ప్రస్తుతం జరుగుతుంది ఏమిటంటే భగవంతుడిని తల్చుకుంటే మరుక్షణంలో సైతాను ప్రత్యక్షమవుతున్నాడు. ఎందుకలా అవుతుందో నాకు అర్థం కావడం లేదు. నా మనసులోని కోరికలు అట్టే ఆలస్యం కాకుండా తీరిపోతున్నాయి. ఆశ్చర్యంగా ఉంటోంది. ఈ విషయం ఎవరితో చెప్పినా నమ్మరు. పిచ్చివాడిని చూసినట్టు చూస్తారు. ఇక్కడ నాకో సదుపాయం కనిపించింది. భగవంతుడికంటే ముడుపులు, మొక్కుబడులూ సమర్పించుకోవలసి ఉంటుంది. సైతానుకేం ఇవ్వనవసరం లేదు. ఉచిత సహాయాలు; సలహాలు. ఇలా అందరి విషయాల్లో జరుగుతున్నాయో, నాలా ఎన్నుకోబడిన వ్యక్తుల దగ్గరే జరుగుతున్నాయో నాకు బోధపడలేదు. ఉండబట్టలేక అడిగినా సైతాను సరయిన జవాబు ఇవ్వలేదు.

# పడగ

మనోప్రియ

నేను కొత్తగా ఆ ఆఫీసులో చేరినప్పుడు నన్ను వేలు దగ్గర అసిస్టెంటుగా వేశారు. వేలు పూర్తి పేరు వేలాయుధం. తెలుగు, తమిళం, కన్నడం ధారాళంగా మాట్లాడుతాడు. కథలూ, కవిత్వం అలవోకగా రాస్తుంటాడు. ఏ సాహిత్య అకాడమీ సభ్యుడో కాకుండా ఇక్కడెందుకు ఉండిపోయాడో ఎంత ఆలోచించినా నాకు తట్టలేదు. ప్రస్తుతం అందులో ఉన్నవాళ్లతో తట్టుకోలేక ఇక్కడ ఉండిపోయి ఉండొచ్చు. వేలుకు నలభయి సంవత్సరాల వయసు ఉంటుంది. సొంత ఇల్లు ఉంది. రెండు అపార్టుమెంట్లు ఉన్నాయి. ఇద్దరు పిల్లలు, ఒక భార్య ఉన్నారు. ఎంచేతనో వేలుకు నేనంటే గురి ఏర్పడింది. ఆఫీసు పనిలో నాకు ఇసుమంతయినా శిక్షణ ఇవ్వకపోయినా లంచాలు తీసుకోవడంలో, ఇవ్వడంలో సంవత్సరం తిరగకుండా ఎన్నో మెలకువలు నేర్పాడు. లంచాల మీద విశ్వవిద్యాలయం సహకారంతో మూడు నాలుగు పుస్తకాలు తీసుకువచ్చే ప్రయత్నంలో ఉన్నానని తను నాతో అన్నాడు. తీసుకువచ్చినా తీసుకురాగలడు. బాగా పలుకుబడి ఉంది. కవులకు, రచయితలకు, కళాకారులకు సన్మానపు పిచ్చి ఉంది- అందరికీ కాదు. ఉన్నవాళ్లను పట్టేస్తాడు. నాకు ఆ విద్య ఇంకా పట్టుబడలేదు. ఇంకొంత సాధన అవసరమనుకుంటాను.



మా ఇద్దరి మీదా పర్చేస్ ఆఫీసరు ఉన్నాడు. అతని పేరు పరబ్రహ్మం. అతనికి నలభయి అయిదు సంవత్సరాల పయినే ఉంటాయి. అతన్ని చూడగానే నాకు జిందాతిలస్మాత్ కవరు మీదుండే బొమ్మ గుర్తు వస్తుంటుంది. కాకపోతే వెనక బల్లెం ఉండదు. అతనికి నేనంటే అస్సలు ఇష్టంలేదు. కారణం నాకు తెలియదు. ఆ సెక్షను నుండి నన్ను వేరే సెక్షనుకు మార్పిద్దామని మూడు నాలుగుసార్లు ప్రయత్నం చేశాడు కాని వేలు పడనీయలేదు. కాలు అడ్డం పెట్టాడు. ఈ విషయంలో సైతాను కూడా నాకు సహాయం చేశాడు. లంచాలు తినడం నేర్చుకున్నాక పని చేస్తున్న సెక్షను వదిలి వెళ్లడం నాకూ ఇష్టంలేదు. అన్ని సెక్షన్లలో లంచాలు రావు.

కథ

తీసుకున్న లంచంలో నాకు వచ్చేది పదిశాతమే. అదీ నేనే తీసుకోవాలి. తీసుకునేప్పుడు ఎక్కడ పట్టుబడిపోతానేమోనని మొదట్లో భయంగా ఉండేది కాని ఇప్పుడు లేదు. బల్లసొరుగు తెరిచి, 'అందులో వేసేయండి' అంటాను. వేలు తన చేతులతో లంచం ముట్టుకోడు. 'ఇంటికెళ్లి మా ఆవిడకిచ్చేయి' అంటాడు. అలానే చేస్తాను. మిగిలిన తొంభయి శాతం ఎవరెలా పంచుకుంటారో వేలును నేనెప్పుడూ అడగలేదు. మందుకొట్టిన సమయంలో కూడా వేలు ఆ రహస్యం చెప్పలేదు. నాకు మందు తాగడం నేర్పింది అతనే. పేకాట గుర్రప్పందాలు అలవాటు కాలేదు. వేలుకు అన్నిటిలో ప్రవేశం ఉంది. పరబ్రహ్మం ఎప్పుడో కాని నన్ను తన గదిలోకి పిలవడు. ఒకసారి నేనూ వేలు అత్యవసరపు పనిమీద అతని గదిలోకి వెళ్లాల్సి వచ్చింది. అతని బల్లకివతలున్న కుర్చీలు చూపించి కూర్చోమన్నాడు. కూర్చున్నాం. నా ముందు డబ్బుల విషయం ఎప్పుడూ మాట్లాడుకోలేదు. అంతకుముందు రెండు రోజుల నుండి అతను ఆఫీసుకు రావడం లేదు. మనిషి నీరసంగా ఉన్నాడు.

"ఇప్పుడెలా ఉంది సార్?" అడిగాడు వేలు.

"ఇవేళ నయంగా ఉంది" అన్నాడు పర(బ్రహ్మం.

"బాధగానే ఉంటుంది".

నాది దూలనోరు. ఊరుకోదు. ఏదో మాట్లాడాలని, "ఏమయింది?" అడిగాను.

"పైల్స్" అన్నాడు వేలు.

నేను పైల్స్ గురించే విన్నాను కాని పైల్స్ గురించి బొత్తిగా తెలియదు. చికెన్ పాక్సు లా ముఖం మీద పొక్కుల్లాటివి వచ్చి ఉంటాయని అతని ముఖంలోకి చూశాను. మందంగా స్నో కొట్టి బాగానే ఉంది.

"ఎక్కడ సార్ పైల్స్?" అడిగాను పరబ్రహ్మాన్ని.

నా మాటకు పర(బ్రహ్మానికి అంత కోపం వస్తుందని నేను ఊహించలేదు. పెద్దగా నా మీద అరిచి ఒక్క క్షణం అక్కడ ఉండకుండా టాయిలెట్‌లోకి వెళ్లిపోయాడు. గంట వరకు తిరిగిరాలేదు. అప్పటి నుండి ఆయన గదిలోకి వెళ్లాలంటే భయం వేస్తుంటుంది.

ఈ మధ్యలో నాకో కొత్త సమస్య వచ్చింది. బొత్తిగా ఊహించనిది. వేలు మంచివాడయి పోయాడు. లంచాలు తీసుకోవడం పూర్తిగా మానేశాడు. తాగడం, పేకాట, గుర్రప్పందాలు అన్నిటికీ స్వస్తి చెప్పేసరికి నాకు పెద్ద దెబ్బే తగిలింది. అతన్ని నమ్ముకుని మోటరుబయిక్ వాయిదాల పద్ధతిలో తీసుకున్నాను. ఒక అపార్టుమెంటు కూడా తీసుకుందామనుకున్నాను. అయిపోయింది. నేనేం చేసే స్థితిలో లేను. నాకంటే ఎక్కువగా పర(బ్రహ్మం కుంగిపోయా డు. అతను వేలు మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాడో, ఏమో! పులి మీద పుట్రలా ఇదొహ టి. వత్తిడికి లొంగకూడదను కుంటాను, వేలు రెండు నెలలపాటు అనారోగ్య కారణాల వ లన సెలవు పెట్టేసరికి మేమిద్దరం కష్టాల్లో పూర్తిగా మునిగిపోయాం. రాబడి పూర్తిగా పడి పోయింది. అడగనిదే డబ్బులు ఇచ్చేవాళ్లు వాళ్ల పనయిపోగానే 'మళ్లొచ్చి కలుస్తాం' అని వె ళ్లిపోతున్నారు కాని, వస్తే ఒట్టు. వేలు సీట్లో ఉంటే ఎవరూ మాట తప్పడం జరగదు. నాకంత నేర్పు వంటబట్టలేదు. నెలా పదిహేను రోజులకు నాకు పిచ్చెక్కిపోయింది. పర(బ్రహ్మం అయితే సగానికి సగం కాలేదు కాని కొద్దిగా తగ్గాడు. పంట్లాం వదుల యింది. ముఖం పీక్కుపోయింది.

**ఆ సాయంత్రం వేలు ఇంటికి వెళ్లాను. మనిషి చాలా పుస్తకాలు చుట్టూ వేసుకుని కూర్చుని కవితలు రాస్తున్నాడు. అతనికి అవాంతరం కలిగించకుండా డి.టి.పి. చేయబడ్డ కవితల పుస్తకం అందుకున్నాను. నాలుగయిదు కవితలు చదివాను. శీర్షిక మటుకు తెలుగులో ఉంది. కవిత తమిళంలోనో, కన్నడంలోనో ఉంది. నిజం చెప్పొద్దూ, లిపి తెలుగులో ఉన్నా నాకు ఒక్క ముక్క అర్థం అయితే ఒట్టు.**

నన్ను తన గదిలోకి పిలిచి, "ఏవిటి, ఏం రావడం లేదు?" అడిగాడు.

"వేలు రావలసిందే" అన్నాను.

అతను పంట్లాం జేబులోంచి మురికి పది రూపాయల నోట్ల కట్టలు అయిదు తీసి, "లెక్కపెట్టుకో. అయిదు వే లు. వీటిని నువ్వుంచుకుంటావో, వేలుకిస్తావో నాకు తెలియదు. నువ్వు ఏంచేస్తావో నేను అ డగను. ఏదో చేసి వేలును ఆఫీసుకు వచ్చేట్టు చేయి. అతనొచ్చి సీట్లో కూర్చుంటే చా లు. మిగతా పనులు మనం చేసుకోవచ్చు..." అంటూ డబ్బులు నాకు ఇవ్వబో తోంటే అలవాటు చొప్పున నా జేబులోంచి పాలిథిన్ కవరు తీసి అతని ముందుంచి "ఇందులో వేయండి" అన్నాను. చేతివేళ్ల ము(ద్రలు పడకుండా ఈ పద్ధతి వాడుకలో పెట్టమని వేలే నాకు సలహా ఇచ్చా డు. ఆచరిస్తున్నాను.



ఈ పనికి పర(బ్రహ్మానికి కోపం వస్తుందని నేను అనుకోలేదు. చటుక్కున కుర్చీలోంచి లేచాడు. ధుమధుమలాడుతూ పళ్లు పటపట కొరికాడు. అవి కట్టుడు పళ్లేమో, ఏవీ ఊడలేదు. శబ్దం మటుకు అయింది. అతను కుర్చీలో కూర్చునేప్పుడు కాస్త (ఫ్రీగా ఉండడా నికి పంట్లాం గుండీలు వదులు చేసుకుంటాడు. అతని సయి జుకు ఏ బెల్టూ దొరకదు. పొట్ట పెంచిన పోలీసులు వాడే బెల్టులు ఉపయోగ పడతా యేమో. నా మీద కోపంతో లేచేసరికి పంట్లాం మోకాళ్ల వరకు జారిపోయింది. అతని చొక్కా పొడుగ్గా ఉండటాన మరో ఆచ్ఛాదన ఉందో, లేదో నా దృష్టికి రాకముందే జారిపోయిన పంట్లాం అం దుకునే (ప్రయత్నంలో నా మీద అరవడం మర్చిపోయా డు. 'ఇహ నువ్వు వెళ్లొచ్చు' అని తలాడించేసరికి 'బతుకు జీవుడా' అనుకుంటూ అతని గదిలోంచి బయటకు వస్తూ, 'థేంక్సూ సైతానూ,



"అటువంటి పనిచేయకు. కావాలంటే ఆఫీసులోనే కూర్చుని కవితలు రాసుకో. నీ పుస్తకాలు అచ్చు వేయించి ఆస్థాన ఆవిష్కరణకర్తల చేత ఆవిష్కరించే బాధ్యత నాది. సామాన్యంగా పుస్తక ఆవిష్కరణ సభల్లో జనం అయిదారుగురుకన్నా ఎక్కువ ఉండరు. కనీసం మూడు వందల మందినయినా తీసుకొచ్చే బాధ్యత కూడా నేనే తీసుకుంటాను. నన్ను నమ్ము"

థేంక్యూ వెరీ మచ్' అనుకున్నాను.

ఆ సాయంత్రం వేలు ఇంటికి వెళ్లాను. మనిషి చాలా పుస్తకాలు చుట్టూ వేసుకుని కూర్చుని కవితలు రాస్తున్నాడు. అవి అచ్చయితే చదివి ఎంతమంది పాఠకులు మామూలుగానో, ఆత్మహత్య చేసుకునో చచ్చిపోతారో నేను ఊహించలేకపోతున్నాను. హైడ్రోజను బాంబు వేసినా ఇంత ప్రమాదం ఉండదుగాక ఉండదు. ఏ విధంగానయినా అకాడమీలో సభ్యత్వం సంపాయించేట్టే ఉన్నాడు. రాస్తున్నవాల్లా తలెత్తి నా వంక విసుగ్గా చూసి తిరిగి రాయడంలో మునిగిపోయాడు. నేనా సమయంలో రావడం అతనికి ఇష్టం లేనట్టుంది. అదేం పట్టించుకోక వెళ్లి అతని పక్కనే కూర్చున్నాను. రాయడానికి ఉపయోగిస్తున్న పేపర్లు ఆఫీసువి. పేడ్, క్లిప్పులు కూడా ఆఫీసువే. ఆఫీసు స్టేషనరీ చాలామటుకు తెచ్చేసి ఉంటాడు. అతనికి అవాంతరం కలిగించకుండా డి.టి.పి. చేయబడ్డ కవితల పుస్తకం అందుకున్నాను. నాలుగయిదు కవితలు చదివాను. శీర్షిక మటుకు తెలుగులో ఉంది. కవిత తమిళంలోనో, కన్నడంలోనో ఉంది. నిజం చెప్పొద్దూ, లిపి తెలుగులో ఉన్నా నాకు ఒక్క ముక్క అర్థం అయితే ఒట్టు. "ఎలా ఉంది?" అడిగాడు. బావుండదన్నట్టు తలూపాను కాని వస్తున్న వాంతిని ఆపుకోలేకపోయాను. లేచి బయటకు పరుగెత్తి వాంతి చేసుకుంటోంటే వేలు భార్య గ్లాసుతో నీళ్లు తీసుకువచ్చి, "వేవిళ్లా?" అడిగింది. ఆమెకు తెలుగు సరిగా రాదు. ఆమె వెనకే వచ్చిన వేలు "ఛ అదేం కాదు. వీడికి పెళ్లి కాలేదు" అన్నాడు.

ఇంట్లోకి వచ్చాక, "సెలవు మరో రెండు నెలలు పొడిగిద్దామని అనుకుంటున్నాను" అన్నాడు.

నా గుండెలో రాయి పడింది. "అటువంటి పనిచేయకు. కావాలంటే ఆఫీసులోనే కూర్చుని కవితలు రాసుకో. నీ పుస్తకాలు అచ్చు వేయించి ఆస్థాన ఆవిష్కరణ కర్తలచేత ఆవిష్కరించే బాధ్యత నాది. సామాన్యంగా పుస్తక ఆవిష్కరణ సభల్లో జనం అయిదారుగురుకన్నా ఎక్కువ ఉండరు. కనీసం మూడు వందల మందినయినా తీసుకొచ్చే బాధ్యత కూడా నేనే తీసుకుంటాను. నన్ను నమ్ము" అన్నాను.

మనిషి మెత్తబడ్డాడు కాని కాదన్నట్టు తల అడ్డంగా ఆడించాడు. "ఏం చేయమంటావు?" సైతాన్ని అడిగాను.

"రాటు తేలుతున్నావు. అతన్ని జయించాలంటే మూడే మూడు సూత్రాలు. మొదటిది పొగుడు. రెండోది ఇంకా పొగుడు. మూడోది వదలకుండా పొగుడు. పడకపోతే అప్పుడను" అన్నాడు సైతాను. ఎంచాతనో ఆ తర్వాత సైతాను నాతో ఎప్పుడూ మాట్లాడలేదు. అందుకు కారణం వేలు కవితలే అని ఇప్పటికీ అనుకుంటాను.

ఏమయితేనేం మూడు సూత్రాలు పనిచేయడానికి ఎక్కువ కాలం పట్టలేదు. వేలు తిరిగి ఆఫీసులో జాయిను అయ్యాడు. పరబ్రహ్మాం సంతోషం అంతా ఇంతా కాదు. నాకు బోనసుగా మరో అయిదు వేల మురికి నోట్ల కట్టలిచ్చాడు. లెక్క బెట్టడానికి కూడా నాకు అసహ్యం వేసింది. లంచాల పని తిరిగి మొదలయింది.

మూడు నెలలు కాకుండా లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ వారికి పట్టుబడిపోయాను. భగవంతుడు కాని, సైతాను కాని నన్ను ఆదుకోలేదు. అవసరాన్నిబట్టి భగవంతుడు, సైతాను కొన్ని సందర్భాలలో ఏకాభిప్రాయానికి వస్తుంటారనుకుంటాను.

# తలనొప్పికి హోమియోచికిత్స

**త**లనొప్పి ఒక జబ్బు కాదు. అదొక వ్యాధి లక్షణం. తలనొప్పికి ఇతర వైద్య విధానాలలో నొప్పి వున్న భాగాన్ని మొద్దు బారేటట్టు చేసే ఔషధాలను ప్రయోగిస్తారు. దాని వల్ల తాత్కాలిక ఉపశమనం ఉంటుంది. కాని నిజమైన రోగ నివారణ జరగదు. ఈ రోగం శాశ్వతంగా తొలగిపోవాలంటే తలనొప్పికి మూల కారణమేదో తెలుసుకొని మందులు ఇవ్వాలి. మూల కారణం కనుగొని, దానిని తొలగించేందుకు మందులు ఇస్తే తలనొప్పి నివారణ సాధ్యం. హోమియో వైద్య విధానంలో ముందు రోగి తలనొప్పి వివరాలు తెలుసుకుంటారు. అంటే తలలో ఏ భాగంలో నొప్పి ఉందో విచారిస్తారు. కొసలు, మాడు,తల వెనకభాగంలో నొప్పి వుందా, సుత్తితో కొట్టినట్టు, సూదులతో గుచ్చినట్టుగా నొప్పి వుంటుందా, ప్రతి రోజూ వస్తుందా, ఎన్ని రోజులకొకసారి వస్తుంది, వచ్చినపుడు ఎంతసేపు వుంటుంది, నొప్పి తీవ్రంగా ఎంతసేపు వుంటుందనే విషయాల్ని కూలంకషంగా పరిశీలిస్తారు. తల కదలించినపుడు నొప్పి వస్తుందా, వెలుతురు చూసినపుడు వస్తుందా, ఎలాంటప్పుడు తలనొప్పి తీవ్రంగా వుంటుందనే విషయాల్ని వైద్యులు పరిశీలిస్తారు. కనుక తలనొప్పి వుందంటూ డాక్టర్ దగ్గరకు వెళ్ళే వారు తమ నొప్పికి సంబంధించిన సకల వివ రాలు డాక్టర్‌కు తెలియజేయాలి. అలాంటప్పుడే దానికి తగిన నివారణ మందుల్ని ఇవ్వడం డాక్టర్‌కు సాధ్యమవుతుంది.

తలనొప్పిలో తీవ్రమైంది పార్శ్వపు నొప్పి. దీని గురించి చాలామంది తరచుగా చెబుతుంటారు. మామూలు తలనొప్పి కన్నా తీవ్రమైంది ఇది. అధిక మానసిక శ్రమ, మూత్రవ్యాధుల వల్ల తలలో ఏదో ఒక పార్శ్వంలో నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి సాధారణంగా సూర్యోదయంతో మొదలయి మధ్యాహ్నం వరకు వుంటుంది. సాయంత్రానికి తగ్గిపోతుంది. కానీ నిత్యం ఈ సమస్యతో బాధపడేవారు ఉన్నారు. కొందరికి దీనికి చికిత్స లేదేమోనని అనుకుంటారు. జీవితమంతా ఈ బాధ తప్పదనుకుంటారు. కాని ఆ బెంగ అక్కర్లేదు. హోమియో వైద్యవిధానంలో దీనికి తగిన చికిత్స ఉంది. ఇక్కడ పేర్కొనే మందులు దీని నివారణకు ఉపకరిస్తాయి.

ఆరోగ్యం

అకోనైటు 200: శీతాకాలం చలి వల్ల పార్శ్వపు నొప్పి వచ్చినప్పుడు తల బద్దలయినట్టుగా ఉంటుంది. కణతలలో అదురుబాటు విశ్రాంతి వలన వుపశమనం లభిస్తుంది.

బెల్లడోనా 200: తలలో రక్తం ఎక్కువగా ప్రవహించుట వల్ల నరాలలో దోషంతో కూడిన తలనొప్పి వున్నట్టుండి కొంతసేపు వచ్చి మళ్ళీ తగ్గిపోతుంది. కొందరిలో మళ్ళీ వస్తుంది. ఇలాంటప్పుడు ఈ మందు వాడాలి.

బెల్సిమియం 200: తలనొప్పిలో కండ్ల చూపు మందగిస్తుంది. తల వెనక భాగంలో ప్రాతఃకాల భోజనం తర్వాత తలనొప్పి తలకు ఇనుపబద్దీని గట్టిగా చుట్టబెట్టినట్టు వస్తుంది. అప్పుడే ఈ మందు ఉపకరిస్తుంది.

హోమియో వైద్యవిధానంలో నొప్పి తీవ్రతను బట్టి ఇంకా అనేకరకాల మందులున్నాయి. పల్సటిల్లా 200, గ్లానాయిన్ 200, స్పైజీలియా 200, సాంగ్వినేరియా 200, నల్ఫరు 200 మొదలైన మందులు తలనొప్పి చికిత్సకు ఉపకరిస్తాయి. అయితే నొప్పిని బట్టి మందులు ఉంటాయి. ఆ నొప్పి తీవ్రతను బట్టి వైద్యులు చికిత్సను నిర్వహిస్తారు. అంతేగాక రోగి ఆరోగ్యానికి సంబంధించిన ఇతరేతర అంశాల్ని పరిశీలిస్తారు. ఆ తర్వాతనే అవసరమైన మందులు ఇస్తారు. అందువల్ల ఒకరు వాడే మందుల్ని మరొకరు వాడకూడదు. డాక్టర్‌తో వైద్యపరీక్షలు చేయించుకొని, ఆయన సూచించిన మేరకు మాత్రమే మందులు వాడటం మంచిది.

– డా.దండెపు బస్వానందం